www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 20 మార్చి 2025
5
తిరుపతి



ఎస్వీయూ ఫిజిక్స్ విద్యార్థినికి 'గేట్'లో 78వ ర్యాంకు

ప్రజాశక్తి - క్యాంపస్

జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గ్రాడ్యుయేట్ యాటిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) లో ఎస్వీ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగ పీజీ పూర్వ విద్యార్థిని బి. కీర్తి 78 వ ర్యాంకు సాధించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కీర్తి ఎస్వీ యూనివర్సిటీలో ఫిజిక్స్ విభాగంలో ఎమ్మెస్సీ పీజీ కోర్సు పూర్తి చేశారు. ఎమ్మెస్సీ ఫిజిక్స్ లో ఫొటానిక్స్ ప్రత్యేక అంశంగా అధ్యయనం చేశారు. ప్రొఫెసర్ బి.దేవప్రసాద్ రాజు ప్రోత్సాహంతో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యారు. గేట్ పరీక్షల్లో ర్యాంకు పొందడం ద్వారా జాతీయ స్థాయి యూనివర్సిటీలో పిహెచ్డీ చేయడానికి అవకాశం ఏర్పడనుంది. ఈ సందర్భంగా గేట్ లో జాతీయస్థాయి 78వ ర్యాంకు సాధించిన విద్యార్థి కీర్తిని విభాగాధిపతి ప్రొఫెసర్ దేవప్రసాద రాజు, అధ్యాపకులు అభినందించారు. విద్యార్థి కీర్తి ఉన్నత భవిష్యత్తును పొందాలని వారు ఆకాంక్షించారు.

వైసిపి వినూత్న నిరసన

ఏమ్మా... టికెట్ తీసుకో...

'చంద్రబాబు'ను అడగండి..!

నేతల అరెస్టు, విడుదల

పల్లె వెలుగు బస్సులో అభినయ్‌రెడ్డి, మహిళా నాయకులు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని కోరుతూ తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బుధవారం వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. వైసిపి నాయకులు భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, మహిళలు తిరుపతి ఆర్టీసీ బస్‌స్టాండ్ నుంచి పీలేరు పల్లె వెలుగు బస్సు ఎక్కారు. కండక్టర్ వారిని టికెట్ అడగడంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీడియోను ప్రదర్శించారు. గతంలో చంద్రబాబు చెప్పిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు మహిళలను టికెట్ అడిగితే 'నా పేరు చెప్పండి' అన్న నినాదాన్ని కండక్టర్‌కు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం అమలులో లేదంటూ బస్ కండక్టర్ వారికి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేషధారణలో ఉన్న వ్యక్తిని మహిళలు తీవ్రంగా దూషించారు. మహిళలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదించారు. వైసిపి నాయకులు, మహిళలు కండక్టర్ ఎంత చెప్పినా వినకపోవడంతో బస్సు కండక్టర్ అలిపిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు అదే బస్సు ఎక్కి, బస్సులో ఉన్న వారందరినీ బస్సుతో పాటు ఎస్వీ యునివర్సిటీ పోలీస్ స్టేషన్ కు తరలించారు. భూమన అభినయరెడ్డితో పాటు మహిళలను, ఆ పార్టీ నాయకులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. దీంతో ఆ పార్టీ నాయకులు పోలీసు స్టేషన్‌లోనూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సొంత పూచికతపై వారిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ శిరీష, టౌన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రరెడ్డి, ఉదయ వంశీ, పసుపులేటి సురేష్, వాసు యాదవ్, అరుణ్ యాదవ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీత యాదవ్ పాల్గొన్నారు.



చంద్రబాబు తిరుమలకు రానున్న సందర్భంగా అడిషనల్ ఈవో అన్నదానసత్రంలో తనిఖీలు

సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్

ప్రజాశక్తి –తిరుపతి సిటీ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 20వ తేదీ తిరుమల పర్యటన సందర్భంగా పోలీసులు సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసామన్నారు. తిరుపతి – తిరుమల పర్యటనకు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వస్తున్నారు. ఈ నెల 20న ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడ నుండి తిరుమలకు రోడ్డు మార్గం ద్వారా చేరుకుంటారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం నుండి తిరుమల శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం వరకు కాన్వాయ్ రిహార్సల్ నిర్వహించారు. రేణిగుంట విమానాశ్రయం నుండి పరిసరాలలో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఇంటెలిజెన్స్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సీఎం పర్యాటన రెండు రోజులు సిబ్బంది ఎక్కడ నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ అధికారులు, నాగభూషణం అదనపు ఎస్పీ క్రైమ్స్, శ్రీనివాసరావు డిఎస్పి రేణిగుంట, రవీంద్రారెడ్డి డి.ఎస్.పి ఆర్మ్‌డ్ రిజర్వ్ పాల్గొన్నారు.

మృత్యువుతో పోరాడి...

అసువులు బాసిన అంగన్‌వాడీ

- సిఐటియు నేతల నివాళి
- నేటి సాయంత్రం అంత్యక్రియలు

ప్రజాశక్తి - పిచ్చాటూరు (తిరుపతి జిల్లా)

గత సోమవారం (ఈనెల 10న) నిర్బంధాలను ఎదుర్కొని విజయవాడలో అంగన్‌వాడీల ఆందోళనకు బయల్దేరి వెళ్లిన అంగన్‌వాడీ టీచర్ శ్రీవాణి బ్రెయిన్ స్ట్రోక్‌తో పది రోజులుగా విజయవాడ, తిరుపతిలో వెంటిలీటర్‌పై చికిత్స పొందింది. మృత్యువుతో పోరాడి బుధవారం తిరుపతిలో మృతిచెందింది. గురువారం మధ్యాహ్నం 3 గంటలపైన ఆమె స్వగ్రామమైన పిచ్చాటూరులో అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబీకులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.

శ్రీవాణి (ఫైల్‌ఫొటో)

తిరుపతి జిల్లా పిచ్చాటూరు అంగన్‌వాడి టీచర్ శ్రీవాణి ఈనెల 10న సోమవారం రాష్ట్ర యూనియన్ (సిఐటియు) పిలుపు మేరకు విజయవాడ ధర్నా నిమిత్తం వెళ్లింది. అయితే బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై కోమాలోకి చేరుకోవడంతో సహచరులు ఆస్పత్రికి చేర్చారు. తొలుత విజయవాడలో చికిత్స పొందిన ఆమెను తిరుపతి స్విమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం, గౌరవాధ్యక్షురాలు ప్రసాద్‌రావు, సహచర అంగన్‌వాడి నాయకులు వెంటిలీటర్‌పై చికిత్స పొందుతున్న శ్రీవాణిని చూసి, కుటుంబీకులకు ధైర్యం చెప్పారు. ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం విజయవాడలోనే ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి, మెరుగైన చికిత్స అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ద్వారా ఫోన్‌చేయించారు. అయితే పది రోజులుగా శ్రీవాణి శరీరం వైద్యానికి సహకరించకపోవడంతో బుధవారం ఆమె తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆమె మృతికి ఎంఎల్ఎ ఆదిమూలం దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆమె మృతికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు నివాళి అర్పించారు. శ్రీవాణి భర్త లక్ష్మీపతిరాజుతో పాటు కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీవాణికి అంగన్‌వాడి టీచర్‌గా ఉంటూనే, స్థానికంగా ఉన్న చుట్టుపక్కల గ్రామాల్లోని చిన్న పిల్లలకు రాత్రివేళల్లో పండరిభజన నేర్పడం అలవాటుగా ఉండేది. ఆమె హఠాన్మరణం పట్ల ఆమె వద్ద భజన నేర్చుకున్న చిన్నారులు, తల్లిదండ్రులు సైతం ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కొడుకు సైతం గతంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ కుటుంబంలో మరోసారి విషాదచాయలు అలముకున్నాయి.

కూనాటి సురేష్‌కు అభినందనలు

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఊరందూరు గ్రామం నందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కూనాటి సురేష్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. విశాఖపట్నంకు చెందిన సెయింట్ మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారు కూనాటి సురేష్ కు గురు బ్రహ్మ రాష్ట్ర అవార్డు– 2024 కు ఎంపిక చేశారు. ఈ అవార్డును విశాఖపట్నంలో జరిపిన కార్యక్రమంలో సురేష్ అందుకోవాల్సి ఉంది. కానీ ఆ కార్యక్రమానికి వెళ్ళలేని కారణంగా ఈ అవార్డును పాఠశాలకు పోస్టు ద్వారా పంపించారు. బుధవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. రాజకుమారి మాట్లాడుతూ విద్యారంగంలో వికసించిన కుసుమం కూనాటి సురేష్ అని కొనియాడారు. గతంలో సురేష్ గురుదేవా, గురుమిత్ర, ఆంధ్రరత్నం, రెండు జాతీయ అవార్డులనూ అందుకున్నారు.

ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి చేతుల మీదుగా అదుకుంటూ

అర్హులందరికీ టిడిఆర్ బాండ్లు : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

అర్హులైన ప్రతి ఒక్కరికీ టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని, త్వరలోనే ఇవ్వనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే కార్యాలయంలో డిసి, డిసిపి ఆధ్వర్యంలో రెండు నెలలుగా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించి, దరఖాస్తులను పరిశీలిస్తున్నామన్నారు. ప్రతివారం ఆన్‌లైన్‌లోనూ, ప్రత్యక్షంగానూ టిడిఆర్ కమిటీ చర్చిస్తోందన్నారు. ఎక్కువమంది నివాసయోగ్యమైన స్థలాలనున వ్యాపారయోగ్యంగా చూపడంతో టిడిఆర్ బాండ్లు పంపిణీకి ఆలస్యం అవుతోందన్నారు. మొదటి విడత కమిటీ సమావేశంలో తొమ్మిది దరఖాస్తులు రాగా, అందులో అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న ఓ వ్యక్తికి బాండు ఇచ్చామన్నారు. రెండో విడత 30 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి త్వరలోనే లబ్దిదారులకు అందిస్తామన్నారు. ఎటువంటి అపోహలను నమ్మవద్దని కమిషనర్ ఎన్.మౌర్య పేర్కొన్నారు.

ప్రశాంతంగా టెన్త్ హిందీ పరీక్ష

ప్రజాశక్తి - తిరుపతి

పదో తరగతి పరీక్షల్లో రెండో రోజైన బుధవారం సెకండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. తిరుపతి జిల్లాలో 164పరీక్ష కేంద్రాల్లో , 31 సిట్టింగ్, 10ఫ్లయింగ్ స్క్వాడ్లు, 164 మంది చీఫ్ సూపరింటెండెంట్ లు, 1526 మంది ఇన్విజిలేటర్ల పర్యవేక్షణలో నిర్వహించిన హిందీ పరీక్షకు మొత్తం 26,660 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 26,413 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయినట్లు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కేవి ఎన్ కుమార్ పేర్కొన్నారు. 98.95శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రకటించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

'శ్రీ సాయి సుధా' ఉచిత బిఎండి పరీక్షలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తిరుపతి రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచితంగా బియండి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఎముకలు, కీళు ,, నరముల వైద్య నిపుణులు డాక్టర్ బి. సుకుమార్ ఇంటస్ ఫార్మా లిమిటెడ్ కంపెనీ ముంబయి వారిచే ఉచిత పరీక్షలు చేయడంతో పాటు సలహాలు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ 45 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఎముకల సాంద్రత పరీక్షించుకోవాలన్నారు. ఎక్సరే బోన్ డెన్సిటీ టెస్ట్ పరీక్షలతో ఎముకల సాంద్రతను తెలుసుకొని క్యాల్షియం పరిమాణాన్ని సాధ్యమైనంతవరకు ఆహారం ద్వారానే భర్తీ చేసుకోవాలన్నారు. సుమారు 70 మందికి పైగా పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధారాణి, డాక్టర్ సుబ్బా నాయుడు, డాక్టర్ హిమబిందు, ఫిజియోథెరపీ డాక్టర్ సునీత, సురేంద్ర పాల్గొన్నారు.

మెడికల్ స్టూడెంట్స్‌తో సమానంగా ఇవ్వాల్సిందే

'దీక్ష'ను కొనసాగిస్తాం : వెటర్నరీ విద్యార్థులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

మెడికల్ విద్యార్థులతో సమానంగా స్టైఫండ్ ఇవ్వాలని గత 48 రోజులుగా శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విద్యార్థులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పొదలకూరు, ప్రొద్దుటూరు, గన్నవరం తదితర ప్రాంతాల్లో దీక్షలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లను కలిసి తమ గోడు వినిపించారు. పలు దఫాలుగా చర్చలు జరిగాయి. వీరి ఆందోళనకు స్పందించిన ప్రభుత్వం అండర్ గ్రాడ్యుయేట్లకు 7వేల నుంచి 10,500, పీజీ విద్యార్థులకు 9వేల నుంచి 13,500, పిహెచ్‌డి స్టూడెంట్లకు 10వేల నుంచి 15వేలకు పెంచుతూ జీవో జారీ చేసింది. అయితే తమకు మెడికల్ విద్యార్థులతో సమానంగా స్టైఫండ్ ఇచ్చేంత వరకూ ఆందోళన విరమించేది లేదని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పురుషోత్తం, పవన్‌నాయక్‌లు 'ప్రజాశక్తి'కి స్పష్టం చేశారు.

23న రాయలసీమ మాలల సింహగర్జన : జేఏసీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్‌ను వ్యతిరేకిస్తూ ఈనెల 23న తిరుపతి కేంద్రంగా నిర్వహిస్తున్న రాయలసీమ మాలల సింహగర్జనను రాయలసీమలోని మాలలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రాయలసీమ మాలల జేఏసీ గౌరవ అధ్యక్షులు అశోక రత్న, అధ్యక్షులు సుదర్శన్ పిలుపునిచ్చారు. స్థానిక బాలాజీ కాలనీలోని అంబేద్కర్ భవన్లో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో వివక్షతను రూపుమాపేందుకు, అణగారిన, వెనుకబడిన వర్గాలను ఉన్నత వర్గాలకు సమానంగా తీసుకొచ్చి, సమ సమాజ స్థాపన చేయాలని అంబేద్కర్ భావించారన్నారు. అందులో భాగంగానే రిజర్వేషన్లు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ రిజర్వేషన్లు ఎత్తేసేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నారని, అందులో భాగంగా ఐక్యంగా ఉన్న ఎస్సీలను మాల మాదిగల పేరుతో విడగొట్టి, ఎస్సీ వర్గీకరణ ముందుకు తెచ్చారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏపీ క్యాబినెట్, అసెంబ్లీ కూడా నిర్ణయం తీసుకోవడం శోచనీయమన్నారు. వర్గీకరణ నిలుపుదల చేయాలని కోరుతూ హలో మాల చలో తిరుపతి నినాదంతో ఈనెల 23వ తేదీన తిరుపతిలో రాయలసీమ మాలల సింహగర్జనను నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో సాయంత్రం మూడు గంటలకు జరిగే సభకు రాయలసీమ వ్యాప్తంగా ఉన్న మాలలను అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మల్లారపు మధు, ధన శేఖర్ పాల్గొన్నారు.

25న మెట్లోత్సవం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులవారి 522వ వర్థంతి ఉత్సవాలు మార్చి 25 నుండి 29వ తేదీ వరకు అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద, తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో, తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా నిర్వహించనున్నారు. మార్చి 25వ తేదీ ఉదయం 6 గంటలకు తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లోత్సవం వైభవంగా జరుగనుంది. మార్చి 26న తిరుమలలో సాయంత్రం 6 గంటలకు నారాయణగిరి ఉద్యాన వనంలో సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహిస్తారు. నాలుగు రోజుల పాటు తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద సాయంత్రం వేళ ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

6- 14 తేదీల్లో కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

రామచంద్రాపురం (చంద్రగిరి) : చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఏప్రిల్ 5వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, సంగీత కచేరీలు నిర్వహించనున్నారు.

24న శ్రీ పద్మావతి అమ్మవారి గజవాహన సేవ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మార్చి 24వ తేదీ గజవాహన సేవ వైభవంగా నిర్వహించినట్లు టీటీడీ చీఫ్ పిఆర్ఓ డాక్టర్ తలారి రవి ఓ ప్రకటనలు తెలిపారు. ప్రతినెలా ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా టీటీడీ గజవాహన సేవను నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా రాత్రి 7 గంటలకు శ్రీ పద్మావతి అమ్మవారు గజ వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు.

ప్రమాదకరంగా బాలికల లింగ నిష్పత్తి : ఆర్డీవో

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బాలుర కంటే బాలికల లింగ నిష్పత్తి ప్రమాదకర స్థాయికి చేరుకుంటోందని శ్రీకాళహస్తి ఆర్డిఓ భానుప్రకాష్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. లింగ వివక్షకు తావు లేకుండా అమ్మాయి ప్రాధాన్యతపై నియోజకవర్గ వ్యాప్తంగా అవగాహన కల్పించాలని సూచించారు. లింగ నిష్పత్తిలో భేదాలకు కారణమవుతున్న లింగ నిర్ధారణ పరీక్షలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. స్థానిక శ్రీకాళహస్తి ఎంపీడీవో కార్యాలయంలో పీసీపీఎన్డీటీ చట్టం అమలులో భాగంగా బుధవారం ఉప జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ, సలహా కమిటీ సమావేశాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో డెకాయ్ ఆపరేషన్లు విధిగా నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. స్కాన్ సెంటర్లు, ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు నిర్వహించేందుకు తప్పనిసరిగా డీఎం అండ్ హెచ్ఓ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీకాళహస్తి డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ వో డాక్టర్ మదులవాణి, శ్రీ కాళహస్తి ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ మధు, డిప్యూటీ డెమో కిరణ్ కుమార్, సీడీపీఓ శాంతి దుర్గ, లీగల్ అడ్వైజర్ ఇంద్రాణి పాల్గొన్నారు.

రివర్ ఎలక్ట్రిక్ స్కూటర్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

బెంగళూరుకు చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ సంస్థ రివర్, తిరుపతి నగరంలో ఏర్పాటు చేసిన స్టోర్ ను టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, ఆర్టీవో మురళీమోహన్ బుధవారం ప్రారంభించారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని పాత హీరో హెూండా షోరూం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రివర్ స్టోర్ కస్టమర్‌లకు ఇండీ, యాక్సెసరీలు, మర్చండైజ్ తో సహా అన్ని రివర్ ఉత్పత్తుల శ్రేణిని ప్రత్యక్షంగా చూసే అవకాశం ఇది అందిస్తుందన్నారు. దాదాపు 829 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న రివర్ స్టోర్ రేణిగుంట రోడ్డు లో సాస్త ఆటోమోటివ్ భాగస్వామ్యంతో ప్రారంభించబడిందని, తిరుపతిలోని ఈ స్టోర్ ఉత్సాహపూరితమైన వాతావరణాన్ని కలిగి ఉందన్నారు. నదీ ప్రవాహాన్ని గుర్తుకు తెచ్చే 'ఫ్లో లైన్లు' తో బ్రాండ్ సౌందర్యాన్ని ప్రదర్శించడానికి వైవిధ్యంగా రూపొందించబడింది. స్టోర్ సౌందర్యంలో ప్రధాన ఆకర్షణగా ఇండీ నిలుస్తుందన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో విశాఖపట్నంలో స్టోర్‌ను ప్రారంభించడంతో రివర్ ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించింది. ఈ కంపెనీ ప్రస్తుతం బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, హుబ్లీ, విశాఖపట్నం, కొచ్చి, కోయంబత్తూరు, మైసూరులో 13 అవుట్‌లెట్‌లను నిర్వహిస్తోంది. రాబోయే కొద్ది వారాల్లో రివర్ తమ కార్యకలాపాలను త్రివేండ్రం, వెల్లూరు, తిరుపూర్, బెల్గాం, పూణేలకు విస్తరించనుంది. మార్చి 2025 చివరి నాటికి, భారతదేశం అంతటా 25 స్టోర్లను తెరవాలని రివర్ ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. ఇండీ ధర రూ1,42,999 (ఎక్స్–షోరూమ్, తిరుపతి). కస్టమర్‌లు టెస్ట్ రైడ్‌ల కోసం స్టోర్‌ని సందర్శించవచ్చు. మర్చండైజ్ ను బ్రౌజ్ చేయవచ్చు, ఇండీని బుక్ చేసుకోవచ్చు. వారు రైడరివర్ .కంలో టెస్ట్ రైడ్‌లను బుక్ చేసుకోవచ్చు, ఆన్‌లైన్‌లో కొనుగోళ్లు చేయవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఆలయ బోర్డు మాజీ చైర్మన్ చక్రపాణి పాల్గొన్నారు.

'కీర్తన ఫైనాన్స్'నూతన కార్యాలయ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ



తిరుపతి ఆధ్యాత్మిక నగరంలోని ఆర్ సి రోడ్డు లో కీర్తన ఫైనాన్స్ నూతన కార్యాలయాన్ని బుధవారం తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు 250 బ్రాంచీలతో కీర్తన ఫైనాన్స్ సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర పరిస్థితులలో అందుబాటులో వుంటూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం గోల్డ్ పై రుణాలు సకాలంలో అందిస్తుండడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, మహేష్ రెడ్డి లతో పాటు బ్రాంచ్ మేనేజర్ సిబ్బంది గౌస్ బాషా, వెంకటేశ్వర్, శివరాం, రమేష్ బాబు పాల్గొన్నారు.

మినిమమ్ టైం స్కేల్ అమలు చేయకపోతే...

'మే'లో కార్మికుల సమ్మె

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

విజయవాడలో..

ఆప్కాస్ రద్దుకు వ్యతిరేకంగా, మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని, కార్మికులకు కు సంక్షేమ పథకాలకు వర్తింపజేయాలని, 62 సంవత్సరాలకు వయోపరిమితి పెంచాలని కోరుతూ ఆప్కాస్, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్నబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర మాట్లాడుతూ మినిమం టైం స్కేలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందన్నారు. దీనివల్ల వర్కర్స్ అందరికీ జీతాలు పెంచకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష 25 వేల మంది పనిచేస్తున్నారు. వారికి కనీస వేతనం అమలు కావడం లేదన్నారురు. ప్రభుత్వం మినిమం టైమ్ స్కేల్ ఇవ్వకపోతే మే 20వ తేదీ నుంచి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి, బాబు గురుకుమార్, మురళి నాయుడు, నందు, వెంకటేష్, ధనుంజయులు, ప్రసాద్, ముని రాజా పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆర్‌కె రోజా

పలువురికి పరామర్శ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: వైసిపికి చెందిన పలు కుటుం బాలను మాజీ మంత్రి ఆర్‌కె రోజా బుధవారం పరా మర్శిం చారు. వడమాల పేట మండ లం పూడికి చెందిన వైసిపి నాయకుడు శివ తండ్రి, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి గంగాధరం ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఆ గ్రామానికి వెళ్లిన రోజా గంగాధరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి శివ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వడమాల పేట మండలం తిరు మన్యం ఆర్‌టిఐ ప్రసిడెంటు మదన్మోహన్ రెడ్డి సొంత బామ్మర్ది రాఘవరెడ్డి కోళ్ల ఫారం అధినేత ఈశ్వర్ రెడ్డి కర్మ క్రియల్లో పాల్గొని అతని చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండలల అధ్యక్షులు, వైసిపి నాయకులు, సర్పంచులు, స్థానిక నాయకులు పా ల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థికి రూ.పదివేల బహుమతి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ఈ విద్యా సంవత్సరం నుండి మండల స్థాయి లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.పదివేల బహుమతి ఇవ్వనున్నట్లు భాకరాపేట హరిప్రియ మెడికేర్ హాస్పిటల్ ఛైర్మన్ బుధవారం ప్రకటించారు. 20024-25 ఏడాది పదవ తరగతి పరీక్ష లు రాస్తున్న విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెపుతూ పరీక్షలలో చిన్న గొట్టిగళ్ళు మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి పదివేల రూపాయల నగదు బహుమతి అందించి సత్కరించనున్నట్లు తలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు, సొంత ఊరికి మంచి పేరు తేవాలని పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను కోరారు.

విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో బీకాం మొదటి సంవత్సరం చదువు తున్న ం బాలాజీ గత నెల ఫిబ్రవరి 20వ తేదీ ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ విద్యార్థి కుటుంబం పేదరికంలో వుండడంతో ఆ కళాశాల అధ్యాపకులు కొంత మేర విరాళాలు సేకరించారు. మంగళవారం బాలాజీ తండ్రి ఎం వీరయ్యను కళాశాలకు పిలిచి 22 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి కోటేశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు నిర్లక్ష్యంగా మెలగడం వల్ల సమస్యలు తెచ్చుకొని తల్లిదండ్రులకు కడుపు కోత మిగల్చ కూడదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి నరసింహులు, వైస్ ప్రిన్సిపాల్ వి వీరయ్య, డాక్టర్ ఏ దేవికె, ఎ నాగేశ్వరరావు, డాక్టర్ పి సుజన, డాక్టర్ కె శ్రీనివాసులు, డాక్టర్ పి గాయత్రి, పి గౌరీ, డాక్టర్ జి కోటేశ్వరరావు, డాక్టర్ సి వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న కళాశాల సిబ్బంది

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా సమస్య ల పరిష్కా రానికి ఈనెల 27వ తేదీ నిర్వహించనున్న 'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కెవి నారాయణ కోరారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ డిఎం కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడు తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బివి రమణయ్య, నాయకులు ఎం శేషయ్య, హరినాథ్, రత్నయ్య రాజారాం, జయచంద్ర, గోపాల్ రెడ్డి, విజయలక్ష్మి, తిరుపతమ్మ, రామయ్య పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టిస్తే కఠిన చర్య: తహశీల్దారు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని గూడూరు తహశీల్దారు చంద్రశేఖర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణానికి చెందిన మొగిరాల నాగేశ్వర రావు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నారని కుటుంబ సభ్యుల వివరాలు దాచిపెట్టి సర్టిఫికెట్ పొందారని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారించి, అతనిపై కేసు నమోదు చేశారని తెలిపారు. ఆ సర్టిఫికెట్‌ను రద్దు చేసేందుకు కలెక్టర్‌కి సిఫారసు చేశామని తెలిపారు.

'మీ-సేవ' ఆపరేటర్ల హర్షం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: 'మీ సేవ' ఆపరేటర్లను ఐటీ శాఖ పరిధిలోకి తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయంపై శ్రీకాళహస్తి ప్రాంత మీ-సేవ ఆపరేటర్లు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వం తమను విస్మరించిందని, మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం మీసేవ కేంద్రాలను పూర్వ వైభవం తీసుకొచ్చేలా నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు సూర్య, కిరణ్, శ్రావణ్, షమీర్, గురవయ్య, శ్యామ్, కవిత, నూతన, మధు యుగంధర్ పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న మీ సేవ ఆపరేటర్లు

పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - క్యాంపస్: డీఎస్‌టీ వేపని ఇంటర్న్‌షిప్ పోస్టర్ ను శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వీసీ ఆచార్య వి.ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్‌టీ క్యూరీ ఏఐ సెంటర్ కృత్రిమ మేధస్సు రంగంలో అధునాతన పరిశోధనలకు మార్గదర్శిగా నిలుస్తుందని, విద్యార్థులకు వాస్తవ ప్రపంచ సమస్యలపై పరిశోధన చేసే అవకాశం కల్పించేందుకు ఈ ఇంటర్న్‌షిప్‌లు అమూల్యమైనవన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌టీ క్యూరీ ఏఐ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి వెంకటలక్ష్మి, ప్రొఫెసర్ సుజాత మ్మ, ప్రొఫెసర్ ఎస్ వాణి, ప్రొఫెసర్ ఆర్ ఉష, ప్రొఫెసర్ విద్యావతి పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ వి ఉమ

ఆర్థిక విశ్లేషణ సూచికలపై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర విభాగం, న్యాయ శాస్త్ర విభాగం సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో డాక్టర్ హరి సింగ్ విశ్వవిద్యాలయం, మధ్యప్రదేశ్ ఆచార్యులు వెంకటమునిరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో స్థూల ఆర్థిక సూచికలను స్థూల జాతీయ ఉత్పత్తి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత, వడ్డీ రేటు గత పది సంవత్సరాల కాలంలో వచ్చిన మార్పులను విశ్లేషించారు. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో ఎఐ ఎంతో ప్రాముఖ్య మన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి మాధవి, డాక్టర్ మాధవి పరదేశి, ఆర్థిక శాస్త్ర విద్యార్థినులు, న్యాయ శాస్త్ర విద్యార్థినులు, పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించండి

ఆర్‌డీవోకు సిపిఎం వినతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పుత్తూరుకు విచ్చేసిన తిరుపతి ఆర్‌డిఓ నరసింహులుకు సిపిఎం జిల్లా నాయకులు ఆర్ వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ తొర్రూరు లెక్క దాఖలలో సర్వే నెంబరు 27లో రెండు ఎకరాలు గోపాల కృష్ణాపురం యానాదులు ఐదుగురు వున్నారని, 40 సంవత్సరాలుగా వారి అనుభవంలో సాగు చేసుకుంటున్నారని, పుత్తూరుకు చెందిన భూస్వామి కదిరి వేలు ఆ భూమిలో పాస్ పుస్తకాలు చేసుకున్నారని, వాటిని రద్దు చేసి గిరిజనులకు అప్పగించాలని కోరారు. గాలేరు- నగరి, ప్రాజెక్టులో రామసముద్రం ఎస్టీ కాలనీ, వేణుగోపాల సాగర్‌లో భాగంగా కశిం కుప్పం ఎస్టీ కాలనీలో నష్టపోయిన వారికి తగిన పరిహారం చెల్లించాల ని కోరారు. ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఎగువ గూళూరు శ్మశానం సర్వే, శిరుగురాజు పాలెం గుంట పోరంబోకు, సర్వే చేసి డీకేటీ పట్టాను రద్దు చేయాలని కోరారు. శ్మశానం ఏర్పాటు చేయాలని కోరారు. భోజనెత్త ఎస్టి కాలనీ, ఒంటిమిట్ట ఎస్టీ కాలనీలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండు చేశారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాలకు ఎంజాయ్‌మెంటు పట్టాలి ఇవ్వాలని, నేష నూరు లెక్క దాఖలాలో లో సర్వే నెంబరు 222లో ప్రభుత్వ భూమిని, భూస్వామి రామ్మూర్తి రెడ్డి ఆక్రమించుకున్నారని ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పట్టాను రద్దు చేయాలని కోరారు. నందిమంగళం లెక్క దాఖలాలో 205, 206లో మరాఠీ గేటు వద్ద భూములను పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, 1984లో ఎస్సీ, ఎస్టీ భూసేకరణ చేసి ఇంటి స్థలాలు ఇచ్చారన్నారు. దీన్ని గ్రామకంఠంగా ఏర్పాటు చేశారని, నందిమంగళం లెక్క దాఖలా సర్వే నెంబర్ 203లో ఆటో కార్మికులకు ఇంటి స్థలాలు ఇచ్చారని వాటిని బాగుచేసి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుబ్రహ్మణ్యం పిళ్లై, వై నందయ్య పాల్గొన్నారు.

తిరుపతి ఆర్‌డివోకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

'క్రై' సహకారంతో స్టెమ్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్: క్రై సంస్థ సహకారంతో తిరుపతికి చెందిన ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్టెమ్ ల్యాబ్ ప్రారంభించారు. పిల్లలలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ , మ్యాథమెటిక్స్‌పై ఆసక్తి పెంచడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి మాట్లాడుతూ ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాలలోని గ్రామాల్లో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీలలో విద్య పై ఆసక్తి పెంచడం కోసం ఒక్కొక స్కూల్‌కి 7 లక్షలు రూపాయలు విలువ చేసే స్టెమ్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. వీటిని ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతాలలో ఉత్తీర్ణత శాతం పెరిగి డ్రాప్ అవుట్లు, బాల కార్మికులు, బాల్యవివాహాలు తగ్గుతాయని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఎక్కువమంది పిల్లలు సైన్స్ కోర్సులపై ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు. ఎంఈఓ భువనేశ్వరి మాట్లాడుతూ స్టెమ్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బడిబయటి పిల్లలు, బాలకార్మికులు, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రగతి సంస్థ కృషి చేస్తోందని, శ్రీకాళహస్తి మండలం లోని అనేక పాఠశాలలు, అంగన్‌వాడీలకు విలువైన సేవలు అందిస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టెమ్ ల్యాబ్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న అతిథులు

రేపు జాబ్ మేళా: ప్రిన్సిపాల్

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలో స్కిల్ హబ్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ ఉద్యోగ మేళా జరుగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, డిఆర్డిఏ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఉద్యోగమేళాలో వీల్స్ ఇండియా, ఎయిర్టెల్, బ్లూస్టార్ కు సంబంధించిన కంపెనీలతో 140 పోస్టులకు ఇంటర్వ్యూలు వుంటాయని పేర్కొన్నారు. పదవతరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చును అన్నారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు, అయితే ఈ ఉద్యోగమేళాకు సంబంధించి అభ్యర్థులు ముందే సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాల కోసం పాలిటెక్నికల్ కళాశాల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చైతన్య చక్రవర్తిని 9440374535 నెంబరు ద్వారా సంప్రదించాలన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించండి: కమిషనర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: 2024-25 ఆర్థిక సంవత్సరానికి పట్టణంలో చెల్లించాల్సిన అన్ని రకాల పన్నులు, ఖాళీ స్థలం పన్నులను వెంటనే చెల్లించాలని కమిషనర్ మంజునాథ్ గౌడ తెలిపారు. కమిషనర్ బుధవారం పలు వార్డుల్లో పర్యటించి పన్నుల బకాయిల చెల్లింపునకు కృషి చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అన్ని రకాల పన్నులు వెంటనే చెల్లించాలని లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. సెలవు దినాల్లోనూ కౌంటరు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్ వద్ద పన్నులు చెల్లిస్తున్న స్థానికులు

గుండె వైద్య చికిత్సను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -కోట: నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ నుండి ప్రముఖ వైద్య నిపుణులు కార్డియాలజిస్ట్ డాక్టర్ జయరాం కోట లోని ఎన్ సి ఆర్ నగర్ లో ఉన్న జనతా క్లినిక్ హాస్పిటల్ కు గురువారం రానున్నారని గుండె వైద్య చికిత్సను సద్వినియోగం చేసుకోవాలని జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ తెలిపారు. గుండె వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఉదయం 10 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జనతా క్లినిక్ ఆసుపత్రి లో వివిధ పరీక్షలు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో గుండె వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జగదీష్ పేర్కొన్నారు.

చెత్త దిబ్బలు తొలగింపు

చెత్త దిబ్బలు తొలగించిన మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి-వెంకటగిరి టౌన్: 'ప్రజాశక్తి' దినపత్రికలో 'పారిశుధ్యాన్ని మెరుగు పరచండి' అని వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. బంగారు పేట బీసీ కాలనీ ఏరియా లో పేరుకుపోయిన చెత్త దిబ్బలను మున్సిపల్ అధికారులు తొలగించారు. స్థానికంగా ప్రజలు 'ప్రజాశక్తి'కి ధన్య వాదాలు తెలిపారు. దోమల బెడద ఎక్కువగా ఉందని ఫాగింగ్ చేయించి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు వాపోయారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

డీఈవో ఆకస్మిక తనిఖీ

తనిఖీ చేస్తున్న తిరుపతి డీఈవో కేవిఎన్ కుమార్

ప్రజాశక్తి -కోట: కోట మండలంలోని స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయాన్ని తిరుపతి డీఈవో కేవిఎన్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించి,ఎంఈఓ కార్యాలయం సిబ్బందిని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి పరీక్షల నేపథ్యంలో కోట మండలంలోని బీసీ గురుకుల పాఠశాల, ఎస్సీ గురుకుల పాఠశాలలో పది పరీక్షలు రాస్తున్న గదులను, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

భూ రీ సర్వే పరిశీలన

ప్రజాశక్తి -రామచంద్రాపురం: భూ రీ సర్వే ను రైతుల సమక్షంలోనే నిర్వహించాలని సెంట్రల్ సర్వే ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ టి సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సొరకాయలపాళ్యం రెవెన్యూలో సర్వే అధికారులు నిర్వహిస్తున్న భూ రీ సర్వేను ఆయన పరిశీలించారు. భూ రీసర్వేను నిష్పక్ష పాతంగా, పకడ్బందీగా నిర్వహిం చాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో రైతులకు భూ రీ సర్వే చేస్తున్నట్లు నోటీసులు అందజేసి అనంతరం రింగ్ సర్వేను ప్రారంభించాలని ఆదేశించారు. రీ సర్వే లో ప్రభుత్వ భూములు కూడా గుర్తించి ల్యాండ్ బ్యాంకింగ్ చేయాలన్నారు. సొరకాయల పాళ్యం రెవెన్యూ లో 372 ఎకరాలకు , 340 ఎకరాలు రీ సర్వే పూర్తి చేశామని, మిగిలిన 32 ఎకరాలు రే సర్వే చేయాల్సి ఉందని రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు అమృత, మండల సర్వేయర్ ఎస్ రమేష్ బాబులు వివరించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రీ సర్వే పూర్తయిన అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి రైతులకు నుండి అభ్యంతరాలను స్వీకరించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కే వెంకటరమణ, డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, వీఆర్వోలు ప్రదీప్ నాయుడు, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే పై సమీక్షిస్తున్న అధికారులు

మహిళలకు 'అవని' డిపాజిట్ పథకం ఒక వరం

సత్యవేడు డిసిసి బ్యాంక్ మేనేజర్ కార్తీక్

ప్రజాశక్తి -సత్యవేడు: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కొత్తగా తీసుకొచ్చిన అవని డిపాజిట్ పథకం మహిళలకు ఒక వరమని తిరుపతి జిల్లా సత్యవేడు డిసిసి బ్యాంక్ మేనేజర్ కార్తీక్ అన్నారు. బుధవారం ఆయన మీడియా మాట్లాడుతూ అవని డిపాజిట్ పథకం మహిళలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పథకంలో డిపాజిట్ చేసుకున్న వారికి అత్యధికంగా 8.30 శాతం బ్యాంకు వడ్డీ చెల్లిస్తుందన్నారు. సీనియర్ సిటిజన్ మహిళలకు 8.40 శాతం వడ్డీ వస్తుందన్నారు. కాలపరిమితి 333 రోజులు అని, పథకంలో కనిష్ఠ డిపాజిట్ 10,000 నుంచి స్వీకరిస్తామని తెలిపారు. ఈ డిపాజిట్ సొమ్ముకు డిఐసిజిసి ఇన్సూరెన్స్ కూడా ఉంటుందన్నారు. డిపాజిట్ స్వీకరణ మార్చి 7వ తేదీ నుంచి ప్రారంభమైందన్నారు. పథకానికి 2025 మార్చి 31 తుది గడువు అని ఆయన వివరించారు. ఈ పథకంలో డిపాజిట్ చేసి అత్యధిక వడ్డీని పొందాలన్నారు.

మోహన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు

మోహన్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- ఏర్పేడు: ఏర్పేడు మండలంలోని మోదుగులపాలెంలో సినీ నటుడు మంచు మోహన్ బాబును గ్రామస్తులు పలువురు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా ఆయన నట జీవితంలో 50 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయనకు స్వగ్రామమైన మోదుగులపాలెంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, భరత్ కుమార్, దయాకర్, శివకుమార్ కిరణ్, మంచు మస్తాన్ నాయుడు, మంచు సుధాకర్ నాయుడు, సందీప్, చందు, సురేష్ మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తిరుపతి సిటీ: ప్రముఖ హీరో, విద్యానికేతన్ విద్యాసంస్థలు అధినేత మంచు మోహన్ బాబు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక విద్యానికేతన్‌లో జరిగిన పుట్టిన రోజు వేడుకలను మంచు యువసేన రాష్ట్ర అధ్యక్షులు సునీల్ చక్రవర్తి మోహన్ బాబుకు ఆయన చిత్రంతో కూడిన వారి చిత్రపటాన్ని బహూకరించి గజమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆలయ ట్రస్ట్ మాజీ చైర్మన్ కోలా ఆనంద్, ప్రముఖ హీరో మంచు విష్ణు, మోహన్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ వర్క్‌షాప్

ప్రజాశక్తి - క్యాంపస్: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని అద్వైత వేదాంత విభాగం నిర్వహించిన శ్రీహర్ష ఖండనఖండఖాద్య గ్రంథ అధ్యయనంపై పది రోజుల అంతర్జాతీయ వర్క్‌షాప్ బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సభాధ్యక్షులు ప్రొ జిఎస్ఆర్ కృష్ణ మూర్తి, ప్రత్యేక అతిథిగా చెన్నైలోని మైలాపూర్‌లోని మద్రాస్ సంస్కృత కళాశాల ఆచార్యులు మణిద్రావిడ శాస్త్రి, రిజిస్ట్రార్ కె.వెంకట నారాయణ రావు, సంస్కృత విశ్వవిద్యాలయంలోని అద్వైత వేదాంత విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.గణపతి భట్ అద్వైత వేదాంత విభాగ అధ్యాపకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అద్వైత వేదాంత విభాగ అధ్యాపకులు ప్రొ. కె.ఎస్.సతీష, డా.నాగరాజ భట్, శ్రీహరి శివరాం ధాయ్‌గుడె, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీల నుండి కాపాడండి: సిపిఎం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: స్థానిక మున్సిపాలిటీలోని రెండవ వార్డు తిమ్మాపురం ప్రజలను డ్రైనేజీ ఇంకుడు గుంత నుండి ఆ గ్రామ ప్రజలను కాపాడాలని సిపిఎం నాయకులు కోరారు. ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా సిపిఎం నాయకు లు ఆ ఊరిలో సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పుత్తూరు డివిజన్ కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామ ప్రజలు డ్రైనేజీ సమస్యను పరిష్కరిం చాలని గత రెండేళ్లుగా కలెక్టర్‌కు, కమిషనర్ కు, మున్సిపల్ కౌన్సిల్ సందర్భంగా అనేక వినతి పత్రాలు సమర్పించిన పట్టించుకోవడంలేదని వంటనే పరిష్కరిం చాలన్నారు. గ్రామాల్లో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో సోమవారం పుత్తూరు మున్సిప ల్ కార్యాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కేఆర్ సుబ్రహ్మణ్య పిళ్లై, గ్రామస్తులు పాల్గొన్నారు.

పుస్తక ఆవిష్కరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య గూడూరు శాఖా ఆధ్వర్యంలో బ్రాహ్మణ భవనంలో నెల్లూరుకు చెందిన పండితులు ఆలూరు శిరోమణి శర్మ, వారి సతీమణి చేతుల మీదుగా మంగళవారం పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శిరోమణి శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణులు అందరూ ఉగాది విశ్వావసునామ సంవత్సర పంచాంగం చదవాలని కోరారు. అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ శిరో మణి శర్మ సేవా భావం కల్గిన వారు అని కొని యాడారు. ఉగాది రోజు బ్రాహ్మణులు పంచాంగ శ్రవణం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం సెక్రెటరీ చిట్టమూరు శ్రీనివాసరావు, కోశాధికారి విద్యా లలిత, దూబగుంట శ్రీనివాస్, వేపకొమ్మ నరసింహారావు , కడివేటి రామ్మూర్తి కనుమెళ్ల వెంకట సుబ్బారావు, ఏలూరు ప్రకాశం, పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: TIRUPATI
I.A. No.18/2025
I.A.No. 4/2018

Y.Muniramaiah .... Petitioner
Vs.
P.Subramanyam Reddy & 12 others .... Respondents

NOTICE TO RESPONDENT NO.1 & 4

R1) P.Subramanyam Reddy, S/o. P.Ranga Reddy, Plot No.2, Srinagar Colony, R.C.Road, Tirupati
R4) A.Lakshman Reddy, S/o. A.Krishna Reddy D.No. 20-5-13F, Sanjay Gandhi Colony, Tirupati

Please take notice that the above case is posted to 1-04-2025 for your appearance. Hence Please be present on 01-04-2025 at 10.30 am before the Hon'ble ASCJ Court, Tirupati. Either personally or through your council. Failing which in your absence the matter will be decided as exparte.

(BY COURT ORDER)
UGRANAM SEKHAR BABU
Advocate, Tirupati, Cell: 9885093782

IN THE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE, SRIKALAHASTI
O.S No. 86/2023

Between
V. Nirmala ...Plaintiff
And
B. Dilli Babu @ B. Dilli (died) by his 2 L.R.s ...Defendants

SUIT SUMMONS TO THE DEFENDANTS No. 2 & 3

To
D2. B. Mokshaja, D/o Late B. Dilli Babu @ B. Dilli
D3. B. Pavithra, W/o Late B. Dilli Babu @ B. Dilli

Both are residing at D.No. 19-4-8H, Flat No. 201, Meenakshi towers, AIR Bypass Road, Tirupathi Town and District.

Whereas the above named Plaintiff has filed the above Suit against you for recovery of the above Suit debt. As per the orders of the said Hon'ble Court the same is intimated to you by way of Publication and the above case is posted on 28-03-2025 for your appearance. Hence you are be present either in person or through your counsel on 28-03-2025 at about 10.30 A.M before the said Hon'ble Court or otherwise the matter will be decided ex-parte.

P. Dasaradha Rami Reddy,
P. Bhaskar,
P. Ayyappa
Advocates for Plaintiff, Srikalahasti.

In The Court of The Principal Junior Civil Judge : Gudur
O.S.No. 99 / 2024

Potturi Vasantha Kumari - Plaintiff
Vs
Goutham Bhatta Charya - Defendant

Notice to Defendant

Goutham Bhattacharya,
S/o **Sukdev Bhatta Charya,**
D.No.15/181, Nehru Nagar,
Gudur Town and Mandal,
Tirupati District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తేది: 7-4-2025** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥ లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎం.రమేష్ బాబు, బి.ఎస్‌సి., బి.ఎల్.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

క్రైం న్యూస్

లారీ ఢీ.. ఒకరికి గాయాలు

ప్రమాదంలో గాయపడ్డ మనోహర్

ప్రజాశక్తి -దొరవారిసత్రం: లారీ ఢీకొని ఒకరు గాయపడిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. పాలెంపాడు గ్రామానికి చెందిన మల్లాం. మనోహర్ నాయుడుపేట నుండి స్కూటర్లో బయలు దేరి పాలెంపాడు కు వెళ్లేందుకు చెన్నై రోడ్డు నుండి నెల్లూరు వెళ్లే రోడ్డుకు మలుపు తిరిగే సమయంలో చెన్నై నుండి నెల్లూరు వైపు వెళుతున్న లారీ వేడంగా ఢీకొంది. పోలీసులు అక్కడికి చేరుకుని స్వర్ణ టోల్ వే అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ అజయ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి-నాయుడుపేట: ఓ దొంగతనం కేసును పోలీసులు ఛేదించి నిందితులను గుర్తించారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసులు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 21తేది ఎవరూ ఇంట్లో లేని సమయంలో తమ ఇంట్లో దొంగతనం జరిగిందని నాయుడుపేట పట్టణంలోని అగ్రహారం పేటకు చెందిన పాదర్తి మాధవి కోటేశ్వరనాయుడు దంపతులు నాయుడుపేట పట్టణ పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ దొంగతనంలో వారి ఇంటి పక్కనే నివాసముంటున్న అక్కిలిగుంట. సుప్రియపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కోటేశ్వరరావు దంపతులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సుప్రియ ఆమె భర్త మధును విచారించగా ఈ దొంగతనానికి తమకు ఎలాంటి సంబంధం లేదని, తమ ఇంట్లో కూడా దొంగతనం జరిగి లక్ష రూపాయలు విలువ చేసే బంగారం పోయిందని వారు ఫిర్యాదు చేశారు. ఇద్దరి కేసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు నిందితురాలు సుప్రియ మాటలపై అనుమానంతో దర్యాప్తు లో భాగం గా సుప్రియ ను తమదైన శైలిలో విచారించగా, సుప్రియ తన ఇంట్లో ఉన్న డబ్బులు, బంగారు వస్తువులను తన అవసరాల కోసం తన భర్తకు తెలియకుండా వాడుకుని పోయాయని అబద్ధం చెప్పానని పక్కన ఉన్న మాధవి వాళ్ళ ఊరెళుతూ ఇంటి తాళాలు ఇచ్చి వెళ్లారని, వాళ్ళ ఇంట్లో లేని సమయంలో సుప్రియ మాధవి ఇంట్లోకి వెళ్లి ఇంట్లోని నల్లపూసల దండ, పూసల దండ, కుచ్చులు మొత్తం 20 గ్రాముల బంగారం దొంగతనం చేసి కుదవ పెట్టుకొన్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ నెల 18వ తేదీన సుప్రియ వద్ద నుండి నల్లపూసల దండ ,పూసల దండ, జడ కుచ్చులు స్వాధీన పరుచుకొని నిందితులను కోర్టుకు హాజరుపరిచామన్నారు. ఈ సమావేశంలో నాయుడుపేట పట్టణ సీఐ బాబి పాల్గొన్నారు.

తిరుమల నిధులు రోడ్లకు వెచ్చింపుపై పిల్

- ప్రభుత్వ వైఖరి చెప్పాలన్న హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి: తిరుపతిలో రోడ్ల నిర్మాణానికి, పారిశుధ్య పనులకు టిటిడి నిధుల వినియోగంపై ప్రభుత్వ వైఖరి తెలియజేయాలని హైకోర్టు కోరింది. రాష్ట్రంతోపాటు టిటిడి, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) తమ వైఖరిని తెలియజేయాలని బుధవారం ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. తిరుపతిలో రోడ్ల నిర్మాణం, పారిశుధ్య పనులకు టిటిడి నిధులను వెచ్చించాలనే నిర్ణయాన్ని జి భాను ప్రకాష్‌రెడ్డి 2023లో వేసిన పిల్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

పెట్రోల్ బంకుల మోసాలపై చర్యలేవీ?

- హెచ్‌పిసిఎల్‌ను నిలదీసిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి: పెట్రోల్ బంకుల్లో మోసాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంధన కొలతలు తేడాలు ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసింది. పెట్రోల్‌లో కిరోసిన్ కలపడం ద్వారా వాహనదారులకు అన్యాయం చేస్తున్నాయని వ్యాఖ్యానించింది. ఇంధన కంపెనీలు కుమ్మక్కైనట్లు స్పష్టమవుతోందని వ్యాఖ్యానించింది. పెట్రోల్ బంకుల మోసాలను హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) దాచిపెడుతోందని ఆగ్రహించింది. కడప, తిరుపతి జిల్లాల్లో రెండు పెట్రోల్ బంకుల మోసాలపై కౌంటర్ దాఖలు చేయాలని హెచ్‌పిసిఎల్‌ను ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశించింది. కడప, అరవింద్ నగర్ వద్ద తేజ ఫిల్లింగ్ సెంటర్, తిరుపతి, శెట్టిపల్లి వద్ద ఉన్న తేజ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంకులు మోసాలపై హెచ్‌పిసిఎల్ చర్యలు తీసుకోవడం లేదని కడప జిల్లా, ఖాజీపేటకు చెందిన వెంకట మహేశ్వర్ రెడ్డి వేసిన పిల్‌పై విచారణను వాయిదా వేసింది.

ఉచిత టైలరింగ్ శిక్షణ

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మండల పరిషత్తు అధికారి గిడ్డయ్య తెలిపారు. 18సంవత్సరాల నుండి 50 సంవత్సరాల ఈబిసి, బిసి, క్షత్రియ, కాపు, కమ్మ, రెడ్డి, వైశ్య మహిళలు ఈనెల 22వ తేదీ లోపు సచివాలయాలు లేదా ఇంటన్నెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తలిపారు. శిక్షణ 45,60,90 రోజులుగా వుంటుందని, శిక్షణ తరువాత అర్హత పొందిన వారికి ఉచితంగా కుట్టుమిషన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమయాల్లో మార్పు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి నిర్వహిస్తున్నారు. తిరుపతి కలెక్టర్ ఆదేశాల మేరకు ఎండ తీవ్రత కారణంగా ఉద యం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహి స్తామని గూడూరు సబ్ కలెక్టర్ రాఘ వేంద్ర మీనా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డివిజన్లోని అధికారులు, ప్రజలు ప్రజా పరిష్కా ర వేదిక సమయాల్లో మార్పును గమనించాలని పేర్కొన్నారు.

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన **దాసరి శ్రావణ్ కుమార్,** తండ్రి **రమణయ్య,** డోర్ నెం.3/4-51రు, అంబేద్కర్ నగర్, గూడూరు టౌన్, తూర్పు గూడూరు, గూడూరు మండలం, తిరుపతి జిల్లా అను వారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్‌కు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి తన తల్లి గారైన **దాసరి సుబ్బమ్మ** గారు రిజిష్టర్డు శెటిల్‌మెంటు **తేది: 06-12-2024 డాక్యుమెంటు నెం.13777/2024** ద్వారా చెందజేసినారని, సదరు **దాసరి సుబ్బమ్మ** గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **వాకాటి పెంచలయ్య** వగైరాల వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం **తేది: 17-05-1999 డాక్యుమెంటు నెం.569/1999** ద్వారా కొనుగోలు చేసినారని, నా క్లయింట్ తల్లిగారు దాసరి సుబ్బమ్మ గారు **తేది: 05-03-2025** న ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి యొక్క ఒరిజినల్ లింకు **డాక్యుమెంట్లు నెం.569/1999 మరియు 3746/2005 ర్లు** ను గూడూరు పాత బస్టాండు వద్ద జెరాక్స్ తీసుకొని తన ఇంటికి పోవుచుండగా మార్గమధ్యలో పోయినవని, సదరు సుబ్బమ్మ గారు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు పోయిన విషయం గూడూరు 1వ పట్టణ పోలీసు స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చి సదరు స్టేషన్ వారి వద్ద నుండి **తేది: 18-03-2025** న నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేట్ పొందివున్నారు. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు ఎవ్వరికైనను దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెచ్చి ఇవ్వవలసినదిగా కోరడమైనది. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లును ఉపయోగించి ఎవ్వరైనా ఎట్టి లావాదేవీలు జరిపిన అవి చెల్లనేరవు. అవి నా క్లయింట్‌ను బద్ధగించవు. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికేని ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల ఈ పత్రికా ప్రకటన తేది నుండి 7 రోజులలోపల ఈక్రింది అడ్రస్సుకు తెలుపుకోవలసినది. తదుపరివచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను బద్ధగించవు.

ఆస్థి షెడ్యూలు

తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా, గూడూరు సబ్ రిజిస్ట్రేషన్‌లో చేరిన గూడూరు మండలం, గూడూరు మునిసిపాలిటీ ఏరియా, తూర్పు గూడూరు గ్రామం, లింకు దస్తావేజు ప్రకారం సర్వే నెం.577/4/2ఎ2/ఎ1 రు, ప్రస్తుత మండల సర్వేయర్ స్కెచ్ ప్రకారం సర్వే నెం.577/4 రు, వార్డునెం.11రు, అశోక్‌నగర్ ఏరియా,లింకు దస్తావేజుల ప్రకారం డోర్ నెం.393-7రు, ప్రస్తుత మునిసిపాలిటీ లెక్కల ప్రకారం హరిజనపాళెం ఏరియా, డోర్ నెం.3/4-5-1 రు, అసిస్‌మెంటు నెం.1029019056రులో చేరిన 23 అంకణ ములా 12 చదరపు అడుగులు లేక 185.33 చదరపు గజములు విస్తీర్ణం గల స్థలమున్నూ, సదరు స్థలములో నిర్మించియుండు 1296 చ॥అ॥ ఆర్‌సిసి కట్టుబడి గల మిద్దె ఇల్లు మరియు ఖాళీ స్థలం వగైరాలకు **హద్దులు : తూర్పు:** తూపిలి పుల్లయ్య గారి ఇంటికి పోవు 1 1/2 అడుగులు వెడల్పు గల వరసందు స్థలం, **దక్షిణం:** మునిసిపల్ స్కావెంజర్, **పడమర:** పాలెపు పోలయ్య గారి ఇంటికి పోవు 1 1/2 అడుగులు వెడల్పు గల వరసందు స్థలం, **ఉత్తరం:** మునిసిపల్ సిమెంటు రోడ్డు.

G.S.R.Ravi Teja Reddy, B.Com., L.L.B., L.L.M.,
Advocate, Door No.23/1150/140, Near Pyramid Lectures Colony, Magunta Layout North,
SPSR Nellore-524003, Cell: 70134 55477.

ప్రతి ఒక్కరూ ఆటల పోటీల్లో పాల్గొనాలి

క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించాలి: కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ప్రతి ఒక్కరూ ఆటల పోటీలలో పాల్గొనడం వల్ల ఒత్తిడి తగ్గించుకోవచ్చని ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎస్ వి తారకరామ స్టేడియంలో ఈ నెల 8 నుండి నిర్వహించిన మెగా కార్పొరేట్ క్రికెట్ టి 20 లీగ్ 2025 విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆటల పోటీలలో పాల్గొనడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. క్రికెట్, వాలీబాల్ టోర్నమెంటులు జిల్లాలో ఎక్కువగా నిర్వహించాలని మెగా కార్పొరేట్ చీఫ్ ఆర్గనైజర్ చీర్ల కిరణ్ కు చూచించారు. చాలా చక్కగా ప్రతిభ కనబరిచిన ఫైనల్ విజేతలైన జిల్లా పోలీస్ జట్టు, అమర్ రాజా ఇరుజట్లకు అభినందనలు శుభాకాంక్షలు తలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వై.అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ పి.సి.రాయల్ విజేతలైన విన్నర్,రన్నర్ జట్లు సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

భూ రీసర్వేను పరిశీలిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ టి శ్రీనివాసులురెడ్డి

రైతుల సమక్షంలోనే భూ రీసర్వే నిర్వహించండి

- అసిస్టెంట్ డైరెక్టర్ టి శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను రైతుల సమక్షంలోనే నిర్వహించాలని సెంట్రల్ సర్వే ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ టి సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సొరకాయలపాళ్యం రెవెన్యూలో సర్వే అధికారులు నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను ఆయన పరిశీలించారు. భూ రీసర్వేను నిష్పక్షపాతంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో రైతులకు భూ రీ సర్వే చేస్తున్నట్లు నోటీసులు అందజేసి అనంతరం రింగ్ సర్వేను ప్రారంభించాలని ఆదేశించారు. రీ సర్వే లో ప్రభుత్వ భూములు కూడా గుర్తించి ల్యాండ్ బ్యాంకింగ్ చేయాలన్నారు. సొరకాయల పాళ్యం రెవిన్యూ లో 372 ఎకరాలకు గాను, 340 ఎకరాలు రీ సర్వే పూర్తి చేశామని, మిగిలిన 32 ఎకరాలు రే సర్వే చేయాల్సి ఉందని రీ సర్వే డిప్యూటీ తహాశీల్దార్ అమృత, మండల సర్వేయర్ ఎస్ రమేష్ బాబులు వివరించారు. అనంతరం రీ సర్వే రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రీ సర్వే పూర్తయిన అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి రైతులకు నుండి అభ్యంతరాలను స్వీకరించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు కే వెంకటరమణ, డివిజనల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, వీఆర్వోలు ప్రదీప్ నాయుడు, సచివాలయ సర్వేయర్లు,, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన వేద సమ్మేళనం

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం, మహర్షి సాందీపని వేద విజ్ఞాన ప్రతిష్ఠాన్ ఉజ్జయినీ సంయుక్తంగా దక్షిణ భారత క్షేత్రీయ మూడు రోజుల వేద సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ వేద సమ్మేళనానికి దక్షిణ భారతంలో ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల వేదపండితులు వంద మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశం వేద విశ్వవిద్యాలయం సంధ్యావందనశాలలో వేద విశ్వవిద్యాలయ ఉప కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులు కంచి చంద్రశేఖరేంద్ర సరస్వతి, మహావిశ్వవిద్యాలయం కులపతులు జి శ్రీనివాస శర్మ, టిటిడి పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ,సాందీపని వేద విజ్ఞాన పీఠం సచివులు డాక్టరు విరూపాక్ష జెడ్డిపాల్ హాజరయ్యారు. ఆచార్య జి. శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ వేదాలు మన భారతీయ సంస్కృతికి మూలాలు అని మనం కాపాడుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. భాను ప్రకాష్ రెడ్డి ప్రసంగించారు. మహర్షి సాందీపని సంస్థ తరుపున ప్రస్తుతం దేశవ్యాప్తంగా 11 వేల విద్యార్థులు వేదాభ్యాసం చేస్తున్నారని దానిని లక్షా 11 వేల స్థాయికి తీసుకువెళ్లి అంతమంది వేద పండితులను తయారు చేయడమే ధ్యేయం అన్నారు.

వికలాంగ పింఛను రికార్డులను పరిశీలిస్తున్న డాక్టరు జగదీష్

పింఛన్ రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి- సత్యవేడు: బుచ్చినాయుడు కండ్రిగ, కాంచన పుత్తూర్ సచివాలయాలకు సంబంధించిన వికలాంగ పింఛను రికార్డులను సత్యవేడు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో తిరుపతి రుయాస్విరి వైద్యనిపుణులు డాక్టర్ పి జగదీష్ బుధవారం సాంకేతికంగా పరిశీలించారు. సత్యవేడు నియోజక వర్గానికి సంబంధించి పింఛన్ రికార్డుల పున: పరిశీలన కేంద్రంగా సత్యవేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పిహెసి ని గుర్తించడంతో మంగళవారం నియోజక వర్గంలోని బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన కంచన పుత్తూరు, బుచ్చినాయుడు కండ్రిగ సచివాలయాలకు చెందిన 48 మంది వికలాంగుల పింఛను రికార్డులు, , అర్హత వివరాలను తిరుపతి రుయా ఆసుపత్రికి చెందిన ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ పి జగదీష్ సదరన్ సర్టిఫికెట్లను, భౌతిక ప్రమాణాలను పునఃపరిశీలించారు. స్థానిక మెడికల్ ఆఫీసర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరిశీలన క్యాంపు వరుసగా మూడు రోజులు నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ విద్యాసాగర్ రావు, వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత పాల్గొన్నారు.

నేడు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ నాలుగవ దీక్షాంత సమారోహం

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో గురువారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాలుగవ దీక్షాంత సమారోహం నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య జిఎస్ఆర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహతి ఆడిటోరియంలో విశ్వవిద్యాలయ 4వ దీక్షాంత కార్యక్రమానికి సంబంధించిన విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం కులాధిపతి, పద్మభూషణ్ ఎన్ గోపాలస్వామి అధ్యక్షత వహించనున్నారు. ముఖ్య అతిథిగా పద్మశ్రీ బిరుదాంకితులు, తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం పూర్వకులాధిపతులు, ఆర్థికవేత్త, సంస్కృత విద్వాంసులు, డాక్టర్ విఆర్ పంచముఖి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. బాల్యం నుండే విద్యార్థులకు బాల కేంద్రాల ద్వారా సంస్కృతాన్ని ప్రతి శనివారం, రవివారం ఉచితంగా విశ్వవిద్యాలయం ద్వారా నేర్పిస్తామని ఈ సంవత్సరం 2,242 మంది బాలలు ఈ కేంద్రం ద్వారా సరళంగా సంస్కృతాన్ని అధ్యయనం చేశారని తెలిపారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా 75 మంది విద్యార్థులు విద్యావారిధి (పిహెచ్‌డి) పట్టాలను ఛాన్సలర్ చేతుల మీదుగా అందుకోనున్నారన్నారు. ఆచార్య, ఎంఏ, ఎంఎస్సి, బిఏ, బిఎస్‌సి, ఎంఎస్సి యోగాథెరపి, సర్టిఫికెట్, డిప్లమో ప్రమాణ పత్రాలను విద్యార్థులు అందుకోనున్నారు. మొత్తం ఈ సంవత్సరంలో వివిధ కోర్సులలో అర్హత పొందిన 564 మంది విద్యార్థులు పట్టభద్రులు కానున్నారు. ఈ దీక్షాంత కార్యక్రమం తిరుపతి స్థానిక మహతి ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుందని వివరించారు. ఉప కులపతులతో పాటు విశ్వవిద్యాలయం పరీక్షా నియంత్రణాధికారి ఆచార్య కంభంపాటి సాంబశివమూర్తి పాల్గొని 4వ దీక్షాంత సమారోహం వివరాలను తెలిపారు. సంస్కృత అధ్యయన–అధ్యాపనంలో అగ్రగామిగా ఉన్న జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం సంస్కృత భాషాధ్య యనానికి, భారతీయ సంస్కృతి ప్రచారానికి మరింత కృషి చేయనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విసి ఓఎస్డి రఘునందన్, ప్రజాసంబంధాధికారి ఆచార్య రమేశ్, సహ ప్రజా సంబంధాధికారులు డాక్టరు కనపాల కుమార్, డాక్టరు బల్జీ దాస్ పాల్గొన్నారు.

మేనేజ్‌మెంట్ ఫర్ స్టార్టప్స్‌పై సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్టుమెంటు ఆఫ్ కంప్యూటర్ సైన్స్, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం 'ప్రొటెక్టింగ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ ఐపీ మేనేజ్మెంట్ ఫర్ స్టార్టప్స్' పై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డాక్టర్ కోటా నీల మణికంఠ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాపర్టీ రైట్స్, ట్రేడ్ మార్క్స్, పేటెంట్స్ అండ్ పబ్లికేషన్స్' అంశాలపై అవగాహన కల్పించారు. దాంతో పాటుగా ఐపి రైట్స్ ని ఎలా సద్వినియోగ పరుచుకోవాలో తెలిపారు. కొత్త సంస్థను లేదా ఆలోచనను మనం ఎలా వాణిజ్యపరంగా మార్చుకోవచ్చుని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విభాగాధిపతులు, ఐసిసి సభ్యులు ప్రొఫెసర్ టి శోభారాణి, డాక్టర్ లత పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- ఏర్పేడు : ఏర్పేడు మండ లంలోని మాధవ మాల గ్రామ పంచాయతీలో రెండవ రోజు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పేడు పిహెచ్ సి వైద్యులు డాక్టర్ శివప్రియ ఆధ్వర్యం లో వైద్య సేవలు అందించారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల నిర్ధారణ కోసం రక్త పరీక్షలు నిర్వహిస్తు న్నారు. 30 మందికి వైద్య పరీక్షలు చేయగా ఒకరికి మాత్రమే సాధారణ జ్వరంగా గుర్తించారు . ఈవో పి ఆర్ డి రమణ కుమార్, పంచా యతీ కార్యదర్శి సుధాకర్ ,సర్పంచ్ తనయుడు సయ్యద్ కరిముల్ల, టిడిపి నాయకులు చంద్రారెడ్డి, రవి నాయుడు తదితరులు గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరం చేశారు. ఎం ఎల్ హెచ్ పి ఆశ లతా, కృష్ణవేణి, ఏఎన్ఎం పద్మ , సూపర్వైజర్ సుబ్బారాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం